౧. వలుగురు మంత్రులును, ప్రభుత్వముయొక్క ఆదాయశాఖ, వాణిజ్యవార్తా మిక శాఖలకార్యదర్శులును, కొన్ని రాష్ట్రాంతర్భాగా భివృద్ధిశాఖల అధ్యక్షులును, సూబేదారులును చేరిన కేంద్రసంఘమొకటి యుండును. ఇది శాశ్వతసంఘము. ఈసంఘముక్రింద జిల్లాసంఘములును, తాలూకాసంఘములు నుండును, వాటియందు ప్రభుత్వోద్యోగేతరులు ఎక్కువమంది యుండురు. కొనికేంద్రసంఘమందు మొదట మూడు వివిధ ప్రభుత్వశాఖల జిల్లాశాఖల అధికారులును సభ్యులుగనుండురు. ఇక గ్రామములలో ఏడుగురు సభ్యులుగను, ఒక పంతులు కార్యదర్శులుగను గ్రామపునర్నిర్మాణ సహాకారసంఘములు ఏర్పరచబడును. తాలూకా సంఘములు ఇట్టి గ్రామసంఘములద్వారా క్షేత్రవ్యవసాయ సాధనములను పశుపోషణమార్గములను, గృహపరిశ్రమవిధానములను వాడుకచేయించి, గ్రామములలో వ్యవసాయస్థితిని, పశువులస్థితిని, గృహపరిశ్రమలస్థితిని వృద్ధిపరచబెట్టించి, గ్రామజీవితమును సౌఖ్యకరముగ చేయుటకుయత్నించును. అంతేగాక గ్రామములందు తయారు చేయబడు సరుకుయొక్క విక్రయముకొరకు మంచిఏర్పాట్లు చేయుదురు. వ్యవసాయ, గృహపరిశ్రమ, గ్రామాభివృద్ధి కరవిషయములలో అవసరమైన పెట్టుబడిని సమకూర్చుటకుగూడ తలపెట్టబడిన ఉద్యమములివి మూలే. ఈ ఉద్యమమును ఆర్థిక సంఘముతో తీసుకొని గ్రామప్రజలే స్వయముగ సంతోషముతో నాయకత్వము వహించుటకే కాని నిర్బంధించబడరు. ఈ ప్రణాళికను అనుసరించి చేయుటకు పనియంతయు సహకారసూత్రముపై జరుగుచుండును. తాలూకాసంఘములు కార్యకారిణీసంఘములుగనుండును. కేంద్రసంఘముయొక్క ప్రయోజనము వివిధ తాలూకా, జిల్లాసంఘములను ఏకసూత్రమున నడుపుచుండుటయే. [illegible] గ్రామపునర్నిర్మాణకార్యక్రమమునంతయు [illegible] విద్యావిధానములనుగూడ [illegible] గ్రామపాఠశాలలో ఉపాధ్యాయులు [illegible] ముఖ్యముగా గ్రామపాఠశాలలో ఉపాధ్యాయులు శిక్షణపొందుటకు కేంద్రములు ఏర్పరచబడును.

కొన్ని సంవత్సరములనుండి నగరమునకు [illegible] మైళ్ళ దూరములోనున్న పల్లెటూళ్లలో గ్రామపునర్నిర్మాణపద్ధతులను నెలకొలిపినారు. సహకారసంఘములను, సహకారబ్యాంకులను, ఇతర చేతిపనులను ఏర్పాటుచేసినారు. గ్రామపంచాయతి ఏర్పాటుచేసినారు. ఇట్లే మంచిఏర్పాట్లు చేసినారు. అక్కడ మొక అభివృద్ధి స్థలమైపోయినది. ఇప్పటి వివరములజూచిన ఇట్టిపద్ధతులనే గ్రామగ్రామమునందు నెలకొలుపజూచుట యీ నూతన ముఖ్యముగా ప్రశంసనీయాంశము.

ఇంకొక విషయమేమన కేవలము అధికారులే తమకుతోచినట్లు చేయుటకాక విద్యావంతులలో పని తీసికొనుటకై ఆలోచించుట గమనింపదగినది. మన రాష్ట్రములో ననేకయువకులు దేశసేవ చేయుటకై యుత్సాహముతో కూడియున్నారు. అంతేకాక అనేక ప్రాంతములలో గ్రంథాలయములు, పాఠశాలలు—అందు ముఖ్యముగా బాలికాపాఠశాలలు—మద్యపాన నిరోధము, సాంఘిక సంస్కరణము, మొదలగు కార్యములు యువకులచే నడుపబడుచున్నవి. ప్రభుత్వమువారిట్టి యువకులను తమ సేవలోనికి దీసికొనిన ఎంతపనియైనను జరుగగలదు.

మరియు ప్రతి గ్రామములో పటేలుతోను బడిపంతులతోను గ్రామపునర్నిర్మాణములో పని తీసికొనవలెననుట చాలవరకు మంచిదే. బడిపంతులుగాని పటేలుగాని యీవిషయములో మొదలు ట్రెయినింగుపొందుట అవసరము.

ప్రతి గ్రామమునకు ముఖ్యావసరములు

(౧) పరిశుభ్రమగు ఇండ్లు
(౨) ,, గాలి
(౩) ,, నీరు
(౪) గ్రామారోగ్యము
(౫) పంచాయితీబోర్డు
(౬) సహకారము
(౭) వ్యవసాయాభివృద్ధి
(౮) చేతిపనులు
(౯) విద్య
(౧౦) పశుపోషణము.

కొన్ని దేశములలో విశేషజ్ఞులను, పరదేశజ్ఞులను అని పిలిచినారు. వేసికొని పనిచేయుదురు. మన ప్రభుత్వమువారు గ్రామపండితులను వేసికొని విద్యావంతులను చేరదీసి గ్రామపునర్నిర్మాణము చేసినచో ఇక ముందు రాబోవు జనాభాలో మన రాష్ట్రముయొక్క అంకెలలో ననేకము లుమారుమారై ప్రపంచమంతటను సర్వత్రా ముఖ్యప్రశంసకు పాత్రమగుననుటలో నేమియు సందేహముండదు.

ఉర్దూ రైప్పును ఈజిప్టు ఈరాక్ దేశములకంపుట

అన్ని దిశలనుండి మెప్పుపొందుట

మన నిజాం ప్రభుత్వపు ఆర్థిక శాఖామాత్యులగు సర్ అక్బర్ హైదరీగారు ప్రయత్నములవలన, మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు నస్తాలీక్ ఉర్దూలిపికి ముద్రాక్షరములను చేయుటలసినదని సర్కారువారు గ్రహించిరి. అభ్యర్థనమును పంపి హైదరాబాదు సెంట్రల్ ప్రెస్సులో పరిశోధనలు చేసి చేసితుదకు ముద్రాక్షరములను తయారుచేయగలిగిరి. ఇట్టిముద్రాక్షరము లిదివరకెన్నడును ఎచటను తయారుచేయబడి యుండలేదు. ఈ కొత్త టైపునకు [illegible] భారతదేశమునందు అనేక భాగములలోను వాడుకలోనున్నది. కొన్నాళ్ళ క్రిందట మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు ఈ కొత్త ముద్రాక్షరములయందు అభిరుచిగల సుప్రసిద్ధ భారతీయులను ఉర్దూ నస్తాలీక్ టైపులను పరీక్షింపజేసి వారల అభిప్రాయములనుకోరిరి. ఈ సందర్భమున హైదరాబాదుకువచ్చిన పెద్దలందరును నిజాం ప్రభుత్వ ప్రధానామాత్యులగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దర్ గారి [illegible] ప్రభుత్వముద్రణశాఖ కార్యదర్శులతోను, నాజములతోను కలిసి ఆలోచించిరి. బ్రిటిషు ఇండియాకుండివచ్చిన సభ్యులందరును ప్రశంసించి, వాటిని కనుగొనునట్లుచేసిన మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారిని మెచ్చుకొనిరి.

ఈ టైపులను కొంతకాలము ఉపయోగించి వత్తర్వాత గవర్నమెంట్ సెంట్రల్ ప్రెస్సువారు వాటినికొన్నిటిని భారతదేశమందలి అనేకముద్రాలయాధికారులకుపంపి వారల అభిప్రాయములనుకోరిరి. మరియు, ఒక యుగ్గివినర్ దాదాకు [illegible] ఇండియాలో ఈ కొత్త టైపులు గొప్పగా స్వపట్టణములలో ప్రదర్శించబడెను. అంతేగాక మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు తమ ప్రతినిధుల ద్వారా అనేకముద్రాక్షర సంస్థలకు ప్రభుత్వవిద్యాశాఖ పంపించినపుడు, వారు ఈ టైపులను మెచ్చుకొనిరి. ఇట్టి సంస్థలు విఖ్యాతపారసీక మహాకవియగు ఫిర్దౌసీ సహస్రాబ్ద్యుత్సవసంబంధమున ఇరానుకుపంపగా, ఆసమయమున అక్కడచేరిన నానాదేశప్రతినిధులు ఈటైపులను మెచ్చుకొనిరి.

ఈ టైపులను రాష్ట్రములో ప్రవేశపెట్టిన తరువాత ఉత్తర హిందూస్థానములో కొందరు వాటిని అనుకరించు టైపులనుచేసి లాభముపొందుటకు యత్నించుచున్నట్లు కనుగొనబడెను. వారలు ఈ టైపులనమూనాలను ఈ హైదరాబాదు నుండి తెప్పించుకొనుటకు యత్నించిరి. తర్వాత కామేశ్వరయ్యగారొకరు ఆవిచేయువిధము చూచిరి. వీరిలో ఒకరను హస్మత్ హైదరాబాదునకు రెండుమూడేండ్లక్రిందట వచ్చి ఇక్కడ నగరములో సెంట్రల్ ప్రెస్సులో ఉద్యోగము సంపాదించుటకు యత్నించెను. [illegible] అందుపైనానే ఇదే టైపుల [illegible] తయారుచేయుటకు యత్నించెను, [illegible] కొత్తనస్తాలీక్ టైపులనే తీసికొనిపోయి, బొంబాయిలో అక్కడొకటి ఇక్కడొకటి [illegible] ఒకకంపెనీ [illegible] కాని అందులకు ఈ నస్తాలీక్ టైపు [illegible] తగిన ప్రోత్సాహము కలుగలేదు.

అందుపై హస్మత్ టైపులలో కొన్నిమాదిరులను చేసి కలకత్తా ఆఫీసులో [illegible] ఇంతలో ఈ సమాచారము మన గవర్నమెంట్ సెంట్రల్ ప్రెస్సువారలకు తెలిసి వారు అతనుకోరిన పేటెంటు నీయరాదని కలకత్తా అధికారులకు తెల్పి మోసమునుండి కాపాడిరి. తన ప్రయత్నము నెరవేరదని కలకత్తాను వదలిరి.

హైదరాబాదు బులిటిన్

ఆంధ్రపత్రికా దశవార్షికోత్సవము

గోలకొండపత్రికకు ౧౦ సంవత్సరములు ౧ తేదితో నిండుచున్నవి.

ఇది నిజాంరాష్ట్రమందలి ఆంధ్రపత్రికల చరిత్రలో అపూర్వవిషయము.

ఇది మా అభిమానులయొక్కయు పాఠకులయొక్కయు, చందాదారులయొక్కయు, ప్రభుత్వమువారియొక్కయు ఆదరాభిమాన నిదర్శనము.

ఈ సందర్భమును పురస్కరించుకొని బుధవారము ౧ తేది ౧౩౪౪ ఫ. నాడు వైశాఖ శు॥ ౧౫ రెడ్డి విద్యాలయ భవనములో

శ్రీ మేజర్ యం. జీ. నాయుడు యం. బి బి యస్ గారి యధ్యక్షతతో నొక గొప్పసభ గావింపబడును. పలువురు వక్తలుపన్యసింతురు. అందరును మా చందాదారులను తప్పక దయచేసి మమ్ము ప్రోత్సహింపవలెనని మనవి.

కే బాలకృష్ణారెడ్డి
సంపాదకుడు.

ధూప్ ఛావూ
లేక
భాగ్య చక్రము

టాకీస్-వివేకవర్ధని-గౌలీగూడాలో సుమారు ౨౦ దినాలనుండి చూపించుచున్న "ధూప్ ఛావూ" టాకీకి జనులు క్రిక్కిరిసిపోయి చూచుచున్నారు. యథార్థముగా నంతకుముందు టాకీయా మాత్రమని పోయి చూడగా దానితో సమానమైన టాకీ యిదివరకు హైదరాబాదుకు రాలేదని చెప్పవచ్చును. కథలో ముఖ్యముగా గ్రుడ్డివాడై "కేసీ" గారున్నూ, అతడు పెంచిన బాలుడున్ను యౌవనుడున్ను, అతని ప్రియురాలున్ను ఏమిస్సిలో ఏమియు లేకుండునట్లుగా అభినయించినారు. అత్యుత్తమమైన ఇంగ్లీషు తేము. దానికి తగినట్టి ప్రతిభా ప్రదర్శనయును, మరియు సీనరీ, సంభాషణలు పాటలు, అన్నియు ప్రత్యక్షము ప్రతిబింబించిన విషయము ఆనందదాయకము. ఎన్నిమారులు చూచినను తనివితీరనిది. ఇంకను చూడనివారు దానిని చూచినతర్వాతగాని యీవిషయములోని యాథార్థ్యము గ్రహింపగాలరు.

౨౫౨౯ వ బుద్ధజయంత్యుత్సవము

ఆగామి ౧౯౩౬ మే ౬ వైశాఖ శు॥ పూర్ణిమ బుధవారము సాయంత్రము ౬ గంటలకు శ్రీమాన్ జి. ఎ. చందావార్కరు ఎం.ఎ ఎంఎల్. ఎ ఎస్ గారి అధ్యక్షతమున చాదర్ఘాటు బ్రిడ్జివద్దనున్న అంబేడ్కరు ఉద్యానవనములో జరుగును.

కావున అందరు రావ ప్రార్థితులు.

వ్యవస్థాపకుడు
కె. ఎన్. రాజరెడ్డి
సెక్రటరీ-ఆదిహిందూ ఉచితవాచనాలయము

మంథెనలో పునర్వివాహము

సనాతనులయందలజడి
(స్వకీయ విలేఖరి)
మంథెన; ౨౫-౭-౧౩౪౫ ఫ.

ఇచటి మాధ్యమిక ప్రభుత్వపాఠశాలలో పాధ్యాయులగు శ్రీయుత వి. వి. కృష్ణారావుగారికిని శాలికౌ పాఠశాలలో పాధ్యాయినియగు శ్రీమతి ఆనసూయాబాయిగారికిని సికింద్రాబాదులో శ్రీబాలకృష్ణారావుగారి పౌరోహిత్యము క్రింద వైదికముగా వివాహము జరిగినది. వధువు బాలవితంతువు, ఆమె వయస్సు ౨౦ సంవత్సరములు, వరునివయస్సు ౨౪ సంవత్సరములు. వధువు మహబూబాబాదలో సహకార సంఘముల రిజిస్ట్రారుగానున్న శ్రీ మంథెన సుదర్శనరావుగారి సోదరి మంథెన గోపాలరావుగారికూతురువారి దిహానుమకొండ స్వగ్రామము. పూర్వాచార పరాయణాలకు ప్రత్యేక నిల్లగునీమంథెనలో సుహోద్యోగులైన మంచెపలసినవారైనను శ్రీకృష్ణారావుగారివివాహమునజూపిన ధైర్యమునకభినందనీయము. వరమేశ్వరుడీదంపతులకు అభీష్టసిద్ధినొసంగుగాక యని ప్రార్థన. స్థానిక సనాతనులమనిచెప్పకొను వారిలో మిక్కిలి విపయమున చాలయలజడి గలిగినది తెచుకోవతాపములను స్థానికులగుచే నీరసారికైనకో జహిష్కారాస్త్రము ప్రయోగించి ఉపశమింపజేసికొనుటకు వారెదురుచూచుచున్నారు.

సనాతనుల నిరాశ

శ్రీరావుగారు వివాహానంతరము తమకందరకు సహపంక్తి భోజనము చేసి విందొసంగెదరనియు, అప్పుడు తాము సారిసైనను, విందునకుపోవుని తర్వాతనికులైనను బహిష్కారాస్త్రమును ప్రయోగించవచ్చును అనియూహించి యువ్విళ్లూరుచుండిన పెద్దలకు, రావుగారు వారికోప్పపము లసంపనందున చాలనిరాశకలిగినది. ఈవివాహమునకు సొంత్రముమీద గ్రామములోని యితరబాలవితంతులవు పైనను, వారితల్లిదండ్రులపైనను సుపరిణామముగలిగినదనియు, వారునన్వరలోనే యిట్టివివాహములకై మార్గములు వెదకుచున్నారనియు యూహీగా తెలియుచున్నది. భగవంతుడు వారికి సహాయపడుగాక!

కలరా

ఈగ్రామ పరిసర గ్రామములగు సూర్యాపల్లి, ఎల్లాసుపురములందు ఈవ్యాధివలన ౧౨ ౧౩ మరణములు కలిగినవి. ఈగ్రామములోపల కూడ రోగలక్షణము లగపడుచున్నను ఇంతవఱకు భగవంతుని యనుగ్రహమువలన నెవరు మరణించలేదు. స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులగు శ్రీడాక్టరు వెంకటమల్లుగారు గ్రామములోని బావులందును, చెఱువులందును క్రిమినాశకౌషధముల వేయించి యీరోగనివారణమునకై చాలపాటుపడుచున్నారు.

దొంగ

సహకారసంఘముల వరంగల్ మదదుగారు నాజంగాక్ గ్రామమునకు దౌరావచ్చి నేడువయము చేరిగివెళ్లిపోయినారు.

విద్యాశాఖవారు ౫౦౦ "తుర్కీ-చరిత్ర" పుస్తకములనుకొంట

హైదరాబాదు, ౨౬-౭-౪౫

మౌల్వీజమాల్ అహమదు సాహెబ్ వ్రాసిన "తుర్కీ-చక్రవర్తుల చరిత్ర" అనుపుస్తకపు ౫౦౦ ప్రతులు ప్రతి ౧కి ౧-౮-౦ చొప్పున ప్రభుత్వ విద్యాశాఖవారు కొనియున్నారు.

రాకపోకలు

నవాబు మొయినుద్దౌలా బహద్దర్ గారు బెంగళూరు వెళ్లియున్నారు.

మిస్టర్ ఎస్. టి. హోలిన్సు, నిజాంప్రభుత్వ రక్షకశాఖ సదరు నాజముగారు వేసవికాలము గడపుటకు ఉదకమండలమేగిరి.

అధికారుల దౌరాలు

సయ్యదు ముజఫర్ హుసేను సూఫీగారు [జిల్లారక్షకశాఖ నాయబునాజం] ఔరంగాబాదు జిల్లాకు, మిస్టర్ ఆయ్యంగారుగారు [జిల్లారక్షకశాఖ నాయబునాజం] వరంగల్లుకరీంనగరము జిల్లాలకు దౌరాపై వెడలిరి.

కొత్వాలుగారి ఉద్యోగకాలపరిమితి

హెచ్చింపబడుట

హైదరాబాదు: ౨౬-౭-౪౫

ప్రభువుగారి ఫర్మానానుసారము, నవాబు దహమదుయార్జంగు బహదరుగారి ఉద్యోగకాల పరిమితిలో మూడుసంవత్సరములు హెచ్చింపబడినవి. ఈసంతోషవార్తవిని పెంకనో నవాబుగారికి పూలమాలలు సమర్పించుకొనవలెనా నాంగీకరింపరైరి.

కాలపరిమితికి ముందే

ఉపకారవేతనము

ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాల ఇంగ్లీషు ఆచార్యులగు నాస్త్రిక సయ్యదు అహ్మదలీపుగారు ఉద్యోగకాలము పూర్తి కాకమునుపే ఉపకారవేతనమునకై విన్నపలేఖ నంపుకొనిరి, అద్దానిని ఉస్మానియా సభవారు అధికారులు మంజూరుచేసిరి.

వీరు ఉపకారవేతనముపై వెళ్లుటవలనందు నియమానుసారం వీలున్నంతవేలపు పొందవచ్చును. వీరు ప్రస్తుతము ఆరోగ్యము కుదుర్చుకొనుటకుగాను ఒకసంవత్సరము సెలవుపొందియున్నారని తెలియుచున్నది. తర్వాత వీరు బహుశః విదేశ సారస్వతకార్యక్రమములతో పాటు ఇంగ్లీషుపత్రికయొకటి ఢిల్లీ లేక లాహోరునుండి తీయనున్నారట!

ద. న్యూ.

బజారు ధరలు

దద్దువెరామనగారు

(హైదరాబాదు ఉస్మానగంజ్)

౨౫-౭-౧౩౪౫ ఫ.

		పల్లా 1కి రు. అ. ప	
బన్సీ గోధుమలు		,,	౧౮౹-౧౯౹
గోధుమలు జెలాల్య మొ॥		,,	౧౭౫-౧౬౹
బియ్యము దొడ్డువి క్రొ॥ మొ॥,			౧౬-౧౬౹
,, నానక్రూంలు క్రొత్తవి,			౧౪౫-౧౯౫
,, డిటో పాతవి ,,			౧౭౫-౧౬౹
,, కిచిసాంబారులు కొత్తవి ,,			౧౭౫-౧౬
,, రామసాగరాలుకొత్తవి ,,			౧౬౹-౧౬౫
,, డిటో పా॥ ,,			౧౮౫-౧౯౹
,, సవోడీలు కొ॥ ,,			౨౦౫-౨౪
,, అమర్ సర్ సన్న బియ్యం ,,			౨౭-౩౯
,, మొలకూరుసన్నబియ్యం ,,			౩౬-౩౭
కందులు	పెద్దవి	,,	౮౫-౯౹
కందిపప్పు	పెద్దవి	..	౧౩౫-౧౪
పచ్చపెసలు		,,	౯౫-౯౫
పెసరపప్పు		,,	౧౦౫-౧౦౫
పల్లపెసలు			౭౹-౭౫
మినుములు		,,	౯౫-౯౫
మినప పప్పు		,	౧౦౫-౧౨౹
ఉలవలు		,,	౬౫-౭
జొన్నలు		,,	౮౫-౯౫
శెనగలు		,,	౧౧౫-౧౨
సెనగలు	క్రొత్తవి	,,	౧౧౹-౧౦
పప్పు		,,	౧౨౫-౧౨౫
తవుడు		,,	౫౹-౬౫
పల్లిగింజలు		,,	౭౹-౭౫
అలచందలు		,,	౮౫-౯
అనుములు		,,	౬౫-౭౹
బటానాలు		,,	౮౹-౮౫
తెల్లనువ్వులు		,,	౨౨౫-౨౩
బెల్లము		,,	౧౧౹-౧౧౫
ఎఱ్ఱచక్కెర		..	౧౩౹-౧౩౫
తెల్లచక్కెర	కోరంకి	..	౧౫౹-౧౪
మదరాసుచక్కెర		,,	
వేరుసెనగ	చిన్నవి	..	౧౬౹-౧౭
పసుపు		.	౧౨౦-౧౧
మిరపకాయలు	కొత్తవి	..	౨౨౦-౧౯
చింతపండు	క్రొ॥ మొ॥	.	౧౯-౧౬
ఆల్లం	13 సేర్లకు	మొదలు	౨౫-౨౫
నెయ్యి	40 సేర్లకు		౪౦-౪౩
పుల్లిగడ్డ	పల్లా 1కి		౪౫-౪౮
యెల్లిగడ్డ	,,		౨౫-౨౫
కొబ్బరినూనె	12 సే॥		౪-౭౫
చింతపండు పాతది			౧౨-౧౬
కుసుమలు			౮౫-౮౫
గడ్డిపువ్వులు			౧౫-౧౪
లంకలు			౮౫-౯౹
లంకపప్పు			౧౧౹-౧౧౫
లంకపిండి			౧౧౹-౧౧౫
ధనియాలు	మాంకౌసలు		౧౫-౧౬
సోమ	,,		౧౫-౧౫
వాలు	,,		౨౫-౨
మెంతులు	,,		౨౩-౨౫
వస్త్రం	వంకికోలం		
ఆముదాలు			౧౪౫-౧౪౫
వెండి	౧౦౦ తు॥		౭౯-౬౦
బంగారము	తు ౧కి		౪౧-౪౧
సవరిను	,,		౨౨౨
తెరలు	పల్లా ౧ కి		౮-౮౫
సౌరలు	,,		౯-౯౫
సొంపు	కోలం		౮౫-౧౫

తండ్రియు కుమారుడు కూడ ప్రేమించిన బాలిక

సిమ్లాపోలీసులచే హైదరాబాదు పోలీసులకు అప్పగించబడుట

అయిదేండ్లక్రిందట మన హైదరాబాదు నగరమందలి ఒక మెహతర్ బాలికను కొందరు ఇక్కడి మెహతర్లు సిమ్లాలో ఇరువురు మెహతర్లకు అప్పగించియుండిరట. ఇరువురు సిమ్లా మెహతర్లును తండ్రియు కుమారుడునట. వారి రువురును ఆబాలికను ప్రేమించి, ఇరువురును పెండ్లాడగోరిరి. కాని బాలిక చిన్నవానినిమాత్రమే ప్రేమించెను. అందుపై తండ్రి బాలికను బలాత్కరించబోగా, ఆబాలిక తెలియకుండా లేచిపోయి సిమ్లా పోలీసుతో మొఱపెట్టుకొనెను. సిమ్లా పోలీసువారలు తండ్రిని కుమారుని నిర్బంధించి బాలికను హైదరాబాదులో దాని తల్లిదండ్రుల కప్పగించవలసినదని పురాణ్ సింగు అను పోలీసు సబ్ఇన్స్పెక్టరు నిచ్చిపంపిరి. వారు హైదరాబాదు నగరమునకు చేరిరికాని ఆబాలిక అయిదేండ్లతర్వాత ఈనగరమును క్రొత్తగా చూచుట యగుటచే తనయింటిజాడ గుర్తించలేకపోయెను అందుచే సిమ్లానుండి కూడ వచ్చిన సబ్ఇన్స్పెక్టర్ ఆబాలికను కొత్వాలుగారి పరముచేసి జరిగినవిషయమంతయు చెప్పి వెళ్లిపోయిరి. కొత్వాలుగారు ఖుఫ్యాఇన్స్పెక్టరగు ఫజల్ రసూల్ ఖాన్ గారిని బాలిక తల్లిదండ్రులజాడ తీయుటకై నియోజించిరి.

వరంగల్లు తాలూకాలోని పెద్దచెరువును బాగుచేయుటకై తామీరాతుశాఖవారు రూ ౬౦౦౦ లు మంజూరు చేసిరి.

గాంధిమహాత్ముని నంది పర్వత నివాసము

గాంధిమహాత్ముడు ఇక రెండువారములలో మైసూరుకు పోవుచున్నారు. అక్కడ మేనెలఅంతయు నందిపర్వతముపై విశ్రాంతిననుభవించుచు గడుపుదురు. మేనెల ౧వ తేదినాడు వారు వారాపట్టణము వదలి మహాదేవ దేశాయిగారితోను, వల్లభాయి పటేల్ గారితోను కలిసి మే ౧౧ వ తేదినాడు బెంగళూరు చేరగలరు. నందిపర్వతము అక్కడికి సుమారు ౪౦ మైళ్ళ దూరములో నున్నది మైసూరు ప్రభుత్వపు వనశాఖ ఇక్కడి సౌకర్యములను గమనించుచుండును.

నవీన దంతములు! దంతవైద్యము!

మా వద్ద అమెరికా దంతములు నూతన పద్ధతుల మీద సరసమైనధరకు తయారు చేయబడును. జీవితకాలమువరకు గ్యారంటీ. పండ్లనొప్పులు, పుచ్చులు, నోటి దుర్గంధములు అద్భుతముగా నివారణచేయబడును.

డాక్టర్ ఆర్. ఎస్. దుర్గయ్య, దంతవైద్యులు

దవాఖానా నిక్టరుఅండుకో.

సుల్తాన్ బజారు, హైదరాబాదుదక్కను.

ఉచితము

ఆరోగ్యపద్ధతులు పటములతో సహా రెండు దేశభాషలలో ఉచితముగా పొందుడు. ప్రతివ్యాధికిని ఔషధము యివ్వబడును. సలహా సమయము ఉదయం. ౭మండి౧౧గంటలు సాయంత్రం ౪ నుండి ౭ గంటలు.

దవాఖానా:—కవిరాజ, ధూల్ పేటరోడ్డు హైదరాబాదు.

శ్రీ కృష్ణ భవన్ రెస్టారెంట్

పచ్చయగు ఫలాహారములు మంచిభోజనము, ప్రయాణికులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చౌకవెలలలో లభించగలవు. కిష్టనరి సామానులుకూడ ఇచట అమ్మబడును,

కే. యస్. కృష్ణయ్యరు, ప్రొప్రయిటర్ కింగ్ కోటిరోడ్డు, హైదరాబాద్ దక్కన్.

పాలిసీలు హాలీసాణెములో ఇవ్వబడును

స్టార్, పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హాలీలో జారీచేయబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మిక ప్రమాద మరణమువల్ల రెండింతల లాభము, శాశ్వత అశక్తతలాభములు, సరళమైన సరండరుగువిలువలు, గ్యారంటీచేయబడిన బోనసులు యింకను యెన్నియో లాభములు గలవు. వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. అండ్ జి. అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, (మదరాసు)

బ్రాంచి:— హనుమకొండ (దక్కను)

పి. యస్. శాస్త్రి,

డివిజనల్ ఆర్గనైజర్:— చదువుకొన్న ఏజంట్లు కావలెను—

నిజాంరాష్ట్రమునకు

ప్రాస్పెక్టసు ప్రతి ఒకటి సికిందారాబాదు — దక్కన్

జాయింటు స్టాకు కంపెనీల రిజిస్ట్రారు వద్ద సక్రమముగా నుంచబడి యున్నది.

ప్రాస్పెక్టసు

డి ఆంధ్రా కెమికల్ వర్క్సు, లిమిటెడు, సికింద్రాబాదు-దక్కన్.

(1913 సం॥ పు హిందూ దేశపు కంపెనీలచట్టము 8 ప్రకారము రిజిస్టరు చేయబడినది)

అనుమతిపొందిన మూలధనము, కల్దారు రూ. 200000. ఒక్కొక్కటి రూ. 50 ల విలువగల 4000 వాటాలుగ విభజింపబడినది. దరఖాస్తుతోకూడ రూ. 10 లును, వాటా అంగీకరించబడినప్పుడు రూ. 10 లును, మిగతదానిని మూడు సమభాగములుగా ఒక్కొక్కతడవ రూ. 10లవంతున మూడుమారులు కోరినప్పుడు చెల్లించవలయును. అట్లుకోరబడు ప్రతితడవకు నడుమ కనీసము ఒక్కనెలయైనను యుండవలయును.

మేనేజింగుఏజంట్లు, డైరక్టర్లు, వారిస్నేహితులు 1000 వాటాలకంటె అధికముకొరకు అప్పుడే దరఖాస్తులుపంపిరి.

డైరెక్టర్లు

గోపీకిషన్ ముర్లీధర్ గారు, ప్రొప్రైటరు, దివాన్ బహాదరు సేట్ రాంగోపాల్ లక్ష్మీనారాయణ, సికింద్రాబాదు.

యస్. పి. జగన్నాథ్ గారు, బి.యస్ సి. ప్రొప్రైటరు, పాపులర్ కెమిస్ట్సు, సికింద్రాబాదు.

టి. పూనంచందుగారు, మునిం, రాయ్ బహాదరు సేటు శ్రీకిషన్, సికింద్రాబాదు.

పింగిలి కోదండరామారెడ్డి, దేశముఖు, వజాజనాజిం, ఫౌజ్దారీ అవ్వల్, హైదరాబాదు— దక్కన్.

నవాబ్ మహమ్మద్ ఫయ్యాజల్లిఖాన్ జాగీర్దార్, ధావాడ, హైదరాబాదు— దక్కన్.

మేనేజింగు ఏజంట్లు

మెసర్సు యస్. పి. జగన్నాథ్ అండు కంపెని, సికింద్రాబాదు. రిజస్టర్డుఆఫీసు: స్టేషన్ రోడ్డు, సికింద్రాబాదు—దక్కన్.

ఈ కంపెని, సంఘముయొక్క మెమొరాండములో తెలిపిన కోరికలతోను, ప్రత్యేకముగా ఆయుర్వేద, ఆంగ్లేయ వైద్యవిధానముల ననుసరించి తయారుజేయబడిన ప్రత్యేకమందులను, సమిశ్రద్రవ్యములను, జీవసంబంధముగ యితరవస్తువులను ఎగుమతిదిగుమతులు చేయుటకును, వాటితో వ్యాపారముజరుపుటకును ఏర్పడినది.

మిగత వున్న సుమారు 3000 వాటాలు యిప్పుడు చందాలకు దొరుకును.

వాటాలకొరకు దరఖాస్తుకాగితముగాని, ప్రాస్పెక్టసు నకలుగాని కంపెనీయొక్క రిజస్టర్డుకార్యాలయములో దొరకును.

దేవాలయ మార్గమున ఉర్సుఊరేగింపు పోకుండ చేయబడుట

కొత్వాలుగారు సాయుధరక్షక భటులతో శాంతిసంరక్షించుట

హైదరాబాదు(దక్కను): ఏప్రిలు27:— హైదరాబాదు సమీపమునందున్న కొర్వ నుగ్రామమున హజరత్ సయ్యదు జలాలుద్దీన్ గోరీయుండెను. దీనిసమీపముననే ఒకదేవాలయము గలదు. గోరిదగ్గర క్రిందటి శనివారము ఉర్సుము జరిగెను ఉర్సు సమయమున పాకలను నిర్మించిరి. ఈ పాకలు దేవాలయమునకు చెందిన స్థలములో నిర్మింపబడుచున్నవని దేవాలయ ట్రస్టీలు ప్రభుత్వమునకు విన్నవించిరి. అందుపై ప్రభుత్వమువారు ఉత్తరువు ననుసరించి దేవాలయముపైపునకుండు ద్వారమున వచ్చుటకుగాని వేరొక క్రొత్తమార్గ మేర్పాటు చేసిరి.

శనివారము రాత్రి యూరేగింపు పాతమార్గమునవచ్చెను, పోలీసువారు సిరికి అడ్డమువచ్చి సహేతుకముగ తిరుపును మాపించిరి. ఊరేగింపులో ౨౦౦౦ మంది ప్రజలుండిరి. వెంటనే పోలీసు కమీషనరు అయ్యంగారుగారలకు పోలీసువారు వెంటబెట్టుకొని వచ్చెను. ప్రభుత్వాధికారులుకూడ వచ్చిరి శాంతినెలకొల్పిరి ఊరేగింపును పాతమార్గమున వెళ్ళి వచ్చిరి అప్రాంతమున పోలీసువారు రాత్రి అంతా కావలా కాయుచుండిరి

పైకారణముల గోరుచుండెను. దీనికి ఉత్తర పైపున దేవాలయము, దక్షిణమున మసీదు గలవు. గోరీకి తూర్పున ఇదివరలో వ్యాగముండెను. ఇందులకు దేవాలయ అధికారులు అభ్యంతరము చెప్పిరి. ప్రభుత్వమువారి ఉత్తరువు ననుసరించి మసీదుపైపునకు క్రొత్త ద్వార మేర్పాటు చేసిరి ౨౦౦మంది హిందువులు దేవాలయమునందుండిరి. అందుచే కలహము సంప్రాప్తమగునేమోయని పోలీసు అధికారులు ముందుగానే తగు రక్షణ వహించిరి కొందరిని అక్కడనుండి కొంపోయిరి విషమ పరిస్థితు లేర్పడునను భయముచే లిగిన వెంటనే ఆయుధముతో పోలీసువారిని రప్పించిరి ప్రాతిద్వారము దేవాలయ సరిహద్దులలో చేరలేదని నిర్ణయించిన తర్వాతనే అమార్గమున ఊరేగింపును వెళ్లనిచ్చిరి.

శ్రీరాజరాజ నరేంద్ర గ్రంథాలయము

(విశేషా)

గ్రంథనిలయమునకు క్రొత్తపుస్తకము జరిగిన పిదప దాదాపుగ అయిమాసములలో దాదాపుగ వినుపదివేల రూపాయలు మూలధనము నాటక ప్రదర్శనముల వలనను దీపావళిభిక్షలవలనను సర్వములనుండి సమకూర్చబడినవి. దీనితో గ్రంథాలయమునకు ప్రాకారము కట్టించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఉపాధ్యాయులగు శ్రీ గోవర్ధనులు నాయుడుగారు విలువగల సరిక్రొత్తయగు ఆరంపాణంప సైకిలు గ్రంథాలయోపయోగముకొరకు ఉచితముగా దయచేసిరి ఈమధ్య గ్రంథాలయ పాలకవర్గమునుండి యొక యుపాధ్యాయుడు రాజినామయిచ్చి సంబంధము తొలగించుకొనుటకు యత్నించినట్లు తెలిసినది ఇది గ్రంథనిలయమునకు దీఅని కొఅంత. ఈలోపము నారింప పాలకవర్గమువారు రాజీనామ ఉపసంహరించునట్లుచేయ ప్రయత్నించుచున్నారు అదృష్టవశమునదది నెరవేరిన గ్రంథనిలయము వృద్ధినొందుట కొటంకము ముండెను. ఈగ్రంథనిలయమును ఇంకనుస్మృతిలోనికితెచ్చి స్థానికములగు ప్రజాసంస్థలవన్నిటిని దీని యాజమాన్యములోనికి తెచ్చుటకు పాలకవర్గమువారు కృషిచేయుచున్నారు. గ్రంథాలయకార్యనిర్వాహకవర్గము సాయంకాలమువారు అపహారమంతో మాతృభాషయగు తెలుగులో సర్వము బోధించుట కనుకూలమగు హైదరాబాదు బాలికల కన్యాగుసాంగాంపవిట నొక నాటకాలము ఉచితముగ వాద్యములతో పట్టణమునండి త్తగ్గాకరమువలకు నెలకొల్పుటకు ప్రయత్నించుచున్నారు. బహుశ వేసవిసెలవుల అనంతరము విద్యాసంవత్సరము ప్రారంభమగునప్పుడు, క్రమముగా ప్రారంభింపబడు గ్రంథాలయము మాతృభాషాభి వృద్ధికోసముతో నానా వర్గములతో సేవచేసి ఉపయోగము నొందుచుండుట సంతోషకరము.

సర్కారె ఆలీ వారి చట్టము పసలి ౧౩౩౬ఫ విహార్ (౨) ప్రకారం రిజిష్టరు చేయబడినది

హైదరాబాదుకోఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటి, లిమిటెడ్, ఫతేమైదానము

సంఘపాలక వర్గము

అధ్యక్షుడు	సహాయ అధ్యక్షుడు
మౌల్వి మహమ్మదు లియాఖతుల్లాగారు యస్. సి. యస్. పైనాన్సు కార్యదర్శి.	శ్రీయుత పండిత గోవిందరావు నాయక్, గారు. హైకోర్టు వకీల్.
గౌరవ కార్యదర్శి	ముఖ్యగౌరవ వైద్య సలహాదారుడు
శ్రీయుత లక్ష్మీనారాయణ గుప్తాగారు యచ్. సి. యస్. తామీరాతు సర్కారె ఆలి లెక్కల పరీక్షకుడు	శ్రీయుత డాక్టరు మేజరు యం. జీ. నాయుడుగారు

నాజిము లు (అధిపతులు)

(౧) మౌల్వీ సయ్యదు ఫజలుల్లాగారు యస్. సి. యస్. సర్కారెఆలీ కోఆపరేటివు సంఘముల నాజిము

(౨) శ్రీయుత ప్రొఫెసర్ కె. [illegible] గారు [illegible]

(౩) మౌల్వీ ఖాజా మొయినుద్దీన్ అన్సారిగారు యస్. సి. యస్. పైనాన్సు సర్కారెఆలి సహాయ కార్యదర్శి

(౪) శ్రీయుత [illegible] గారు చార్టర్డు అకౌంటెంటు సహాయ సరసుమహాసబు సర్కారెఆలి.

నగరములోను, జిల్లాలలోను పరస్పర సహాయ విషయమునందు అభిరుచి గలిగియుండిన శక్తి, జ్ఞానము గల ఏజంట్లు [ప్రచారకులు] కావలయును దరఖాస్తులు పంపుకొనుడు

బ్యాంకర్సు

హైదరాబాదు కోఆపరేటివు డొమినియన్ బ్యాంకు [హైదరాబాద్]	హైదరాబాదు కోఆపరేటివు [illegible] బ్యాంకు [మహబూబు] సర్కారెఆలి జిల్లాలయొక్క కోఆపరేటివు బ్యాంకుల సహా

హిట్లరు జీవితము

౧-౫ వ పేజీ తరువాయి

నని హిట్లరుయే ఈసంఘముయొక్క ఉద్దేశము. ఈసంఘవ్యాప్తికై ప్రచురణలను, ప్రచారమును విసుగువిరామములేకుండ, భోజనము సంగతియైనను మరచి ప్రయత్నించుచుండెను. ఇతడు ఎంతవక్తృత్వశక్తి గలవాడు, యుక్తియుక్తముగను, నమ్మదగినదిగను, మిక్కిలి మనోహరముగను, ఉత్సాహవంతమైన వాగ్ధోరణితో ఉపన్యసించుచుండెను. ఇతని యుపన్యాసములు వినుటకు వేనవేలు ప్రజలు గుమిగూడుచుండిరి. ఎవరికేసంశయములు గలిగినను, నిరాటంకముగ వారి సంశయములు దీర్చుచుండెను. వీరి యుపన్యాసములు విన వచ్చినవారిని దేశభక్తులుగ మార్చివైచి తనపక్షమునందు గలుపుకొనుచుండెను. ముట్టమొదట ౭ గురితో స్థాపించిన సంఘమునందు వేనవేలు ప్రజలు చేరిరి. ఈసంఘముపైననే నేడు జర్మనీయొక్క భావి భాగ్యోదయము ఆధారపడియున్నది. హిట్లరే యీ సంఘమునకు ముఖ్యాధికారి. ౧౯౨౦ లో అతడు కార్మిక సంస్థకు అధ్యక్షుడుగా యెన్నుకొనబడెను. అతడు నిరంతరము రాత్రి పగలు అనువది లేక కార్మికోద్యమమును గురించి ప్రచారము చేయుచు ఇప్పటికిని వివాహము చేసుకొనుటకు తీరికలేక బ్రహ్మచారిగా యుండెను. కార్మికులకు, కర్షకులకు దాస్యవిముక్తి గల్పించుటలో హిట్లరు మార్గదర్శకుడాయెను. హిట్లరు కార్మికోద్యమము యొక్క ఉద్దేశ్యములు ఒక ప్రణాళిక రూపమున ౨౪-౨-౧౯౨౦ వ సం॥మున ప్రకటించబడినవి. అందు జర్మనీదేశ రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు చక్కబరచుకొనుటకు ఒక విధానము తయారుచేసెను. దీనిని కొందరు సమ్మతించిరి. కొందరు సమ్మతించలేదు. ఈ ప్రణాళికయందు లోపములుగలవనియు, ఈ సూచనలు జర్మనీకి ఏవిధమయిన లాభము నీయవనియు బోల్షివిక్కులు ఖండించి, హిట్లరుకు ఎదురుగ ప్రచారము చేయ దొడంగిరి. కాని వారి ప్రచారమునకు ఏమాత్రము ప్రోత్సాహము లేకపోయెను. దినములు గడచినకొలది హిట్లరునందు భక్తియెక్కువాయెను. ఆయన చెప్పినట్లు మారుమాటాడక శిరసావహించుచుండిరి. క్రమక్రమముగా హిట్లరు పలుకుబడి హెచ్చెను. ప్రజలు తన ప్రణాళికయందు ఆమోదము చూపిరి. హిట్లరు తన ప్రణాళికను శాసనసభయందు ప్రవేశపెట్టెను. సభ్యుల భోగవశము పోయెను గాని వారు త్రోసివేయలేకపోయిరి. హిట్లరు తనపట్టుదల విడక మరింత ఉత్సాహముతో ప్రచారము చేసెను.

శాసనసభను బెదరించుటు.

౮-౧౧-౧౯౨౩ వ తేదీ హిట్లరునకు శుభదినము. ఆ దినము ఒకేరియా నగరమందు శాసనసభా సమావేశము జరుగుచుండెను. ఆశాసనసభ ప్రేక్షకులచే క్రిక్కిరిసియుండెను. హిట్లరు తనకు నమ్మకమయిన కొంతమందిభటులను వెంటతీసుకొని వొక హోటలులో అ శాసనసభామంటప ద్వారమున ప్రజలందరు ఆశ్చర్యపడ అకస్మాత్తుగా దిగెను. హిట్లరు తట యీ సభయందు ప్రవేశించి సభాధ్యక్షుని దగ్గరకు పోయెను. అంతట హిట్లరు తన పిస్టలు తీసి పైకి కాల్చెను. ప్రజలందరు ఇది చూచి భయభ్రాంతులై ఏమిచేయుటకును తోచక నిర్ఘాంతపోయిరి. హిట్లరు తన ప్రణాళికను సభవారి ముందుపెట్టి దానిమీద సంతకము చేయవలెనని మొదట నిర్బంధించెను గాని [illegible] హిట్లరుతోటి సంప్రదించి [illegible] [illegible] హిట్లరు [illegible] [illegible] [illegible] [illegible] ఉత్సాహము, [illegible] సాహసమును చూచి ఆశ్చర్యచకితులైరి.

హిట్లరుని నిర్బంధము

హిట్లరు తన ప్రణాళికను గురించి [illegible] ప్రచారము చేయ దొడంగెను. ఈ ప్రచార ఫలితముగా జర్మనీయందు పెద్ద పోలీసు

[illegible] యులు లేరిరి. ఇతర హిట్లరు పార్టీ, కేంద్ర ప్రభుత్వము వారి పార్టీ, సోషలిస్టులు, కమ్యూనిస్టులు మొదలగువారు. వీరిలో హిట్లరు పార్టీయందు గలను. కేంద్రపార్టీకి చెందిన ప్రభుత్వమువారును, వారి ఉద్యోగస్థులును హిట్లరు ప్రణాళికయందు అయిష్టము చూపిరి. ఈ రెండు పార్టీలకు గలిగిన భేదములవల్ల జర్మనీయంతయు కలవరగోళముగా నుండెను. హిట్లరును ఆయన సహచరులను విప్లవకారులుగా పరిగణింపబడిరి. వీరిని హతమార్చినగాని దేశమునందు శాంతియుండదని ప్రభుత్వము నిశ్చయించెను. ఒక దినమున హిట్లరు ఆయన సహచరులతో మ్యూనిచ్ నగరమున పోలీసువారు తుపాకులు గాల్చిరి. అనేకులు తుపాకిదెబ్బలకు గురియై మరణించిరి. హిట్లరుకు బలమయిన గాయములు తగిలెను. హిట్లరును పోలీసువారు బంధించి ఐదు సంవత్సరములు కారాగార శిక్ష విధించిరి గాని, దేశమునందు శాంతము ఏమాత్రము గలుగలేదు. శిక్షపూర్తికాకముందే ౧౯౨౪ వ సంవత్సరమున డిసెంబరు మాసమునందు హిట్లరు వదలివేయబడెను.

నాజీపార్టీ స్థాపన

హిట్లరు జైలునుండి విడుదలైవచ్చిన తరువాత ఆయన పలుకుబడి హెచ్చెను. హిట్లరు ఉద్యమము విడనాడలేదు. మరల దేశమంతయు తిరిగి ప్రచారము చేసెను. ప్రజలనేకమంది తనపార్టీయందు చేరిరి. ఎక్కడచూచిన హిట్లరుఅని పేరే, ఎక్కడ వినినా హిట్లరును గురించియే చెప్పుచుండిరి. జర్మనీ యంతయు హిట్లరు మయమైపోయెను. అతని నిష్కళంకదేశాభిమానము, యాతని దృఢసంకల్పములను ప్రజలు అచ్చెరువొందసాగిరి. ఈతని మాటలు దేశములో చెల్లుబడియగుచుండెను. ఈపరిస్థితులలో హిట్లరు ఒక నూతన పార్టీని స్థాపించెను. దీని పేరు నాజీపార్టీ. ఈ పార్టీకి హిట్లరు సర్వాధికారి. హిట్లరు నాజీపార్టీని స్థాపింపచేయుటకు పలుబాధలుపడెను. పిటికి తోడుగ సర్వాధికారియగు హిండెన్‌బర్గు హిట్లరు పార్టీని అణగద్రొక్కుటకు సర్వశక్తుల ధారపోసెను కాని ఏమియుచేయలేక పోయెను. హిట్లరునే ప్రజలు ప్రేమించుచుండిరి.

ఉన్నతస్థానాక్రమణ

జర్మనీదేశపు ఛాన్సలర్ పదవి ఎన్నికలు జరిగెను. ఛాన్సలర్ పదవికి హిట్లరు హిండెన్‌బర్గు పోటీచేసిరి. [illegible] హిండెన్‌బర్గు గెలిచెను. అంతమాత్రమున నే హిట్లరు అధైర్యము చెందక మరుసటి సంవత్సరము అనగా ౧౯౩౩ ఛాన్సలర్ పదవికి పోటీచేసెను. అప్పుడు హిట్లరుకు మిత్రభేదిపోయినవచ్చెను. హిట్లరు జర్మనీదేశపు సర్వాధికారి ఆయెను. జర్మనీ బాగోగులు హిట్లరుమీద ఆధారపడియుండెను. హిట్లరు విజయమునకు ప్రజలు ఉత్సవములు జరిపి తమసంతోషము వెల్లడించిరి. జనవరి ౩౦ వ తేదీన జర్మనీదేశపు రీచ్‌స్టాగ్ సభకు అధ్యక్షత వహించెను. జర్మనీదేశములో చిన్నకుటుంబమున పుట్టి ఉన్నతపదవిని బొందిన జర్మనీయులలో హిట్లరు మొదటివాడు.

హిట్లరుజీవనము

హిట్లరు నిరాడంబరజీవి, శాకాహారి. సిగరెట్లు మొదలగు మత్తుపదార్థములను ఈయన త్రాగడు. హిట్లరు దేశభక్తుడు. [illegible] సామాన్య జీవనము చేసి ప్రజలను సంతోషపెట్టుచుండెను. ఈయన నిరాడంబరజీవనము చూచి ప్రజలు అనుసరించుచుండిరి. జర్మనీదేశపు కల్యాణమే ఈయన జీవిత పరమావధి.

స్త్రీలకు సైనికశిక్ష

[illegible] భాగ్యోదయము స్త్రీలవల్లనే [illegible] [illegible] [illegible] విద్య [illegible] [illegible] స్త్రీలకు [illegible] స్త్రీలు దేశసౌభాగ్యము [illegible] సహితము [illegible] ఏర్పాటు చేయుచుండెను

సామాన్యజీవనమత

[illegible]

మునుపలేదు. బీదజనులతో కలసిమెలసి [illegible] సర్వశక్తి [illegible] వారి బాగోగులను విచారించుచు [illegible] లేదు. ఆయన జర్మనులు ఆదర్శపురుషుని గాను తాను జర్మనీదేశమునకు సర్వాధికారి [illegible] [illegible] యని ఏమాత్రము గర్వము లేదు. బీదలకు [illegible] [illegible] అనేక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] బీదసాదలకు [illegible]